నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఎస్.రాయవరం: కొరుప్రోలు సబ్ స్టేషన్ పరిధిలో ఫి.ధర్మవరం, సోమిదేవపల్లి గ్రామాలకు మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు అనకాపల్లి ఈఈ రాజశేఖర్ తెలిపారు. ఆయా గ్రామాల్లో చెట్టుకొమ్మలు తొలగింపు పనులు కారణంగా ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ అసౌకర్యం ఉంటుందన్నారు.









పదిలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

రాంబిల్లి (యలమంచిలి): పదో తరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని డిప్యూటీ డీఈవో అప్పారావు అన్నారు. రాంబిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సోమవారం సందర్శించారు. అక్కడ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధమవ్వాలో పలు సూచనలు సలహాలు అందించారు. ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశమై పాఠశాలలో మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంఈవో సూర్యారావు, హెచ్ఎం వేణుగోపాల్ పాల్గొన్నారు.


ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డిప్యూటీ డీఈవో అప్పారావు

పశు ఆరోగ్య శిబిరాలకు స్పందన

కోటవురట్ల: మండలంలోని చినబొడ్డేపల్లి, కైలాసపట్నం గ్రామాల్లో సోమవారం నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరాలకు మంచి స్పందన వచ్చింది. చినబొడ్డేపల్లిలో సర్పంచ్ పైల శివరామ్, ఎంపీటీసీ యలమంచిలి ప్రకాష్ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. పాములవాక పశు వైద్యాధికారి హరిప్రియ పశువులకు చికిత్స అందించారు. ఆమె మాట్లాడుతూ లింగ నిర్ధారణ వీర్యంతో రైతులకు మేలు జరుగుతోందని, సత్ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. ఈ శిబిరాల ద్వారా పశువులకు గర్భకోశ చికిత్స, మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందు వేస్తున్నట్టు చెప్పారు. పాడి రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

మేలుజాతి పశువులను కొనుగోలు చేసుకోవాలి

మునగపాక: అజోల్లా వాడడం ద్వారా పాలలో వెన్నశాతం పెరుగుతుందని తద్వారా రైతులకు మేలు జరుగుతుందని మండల పశువైద్యాధికారి లావేటి ప్రదీప్‌కుమార్ తెలిపారు. వెంకటాపురంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి పశువులకు రక్త, పేడ పరీక్షలు చేశారు. నట్టల నివారణ మందులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ మేలు జాతి పశువులను కొనుగోలు చేయడం ద్వారా ఆదాయం పెంచుకోవచ్చన్నారు. సర్పంచ్ సుందరపు తాతాజీ, మాజీ సర్పంచ్ కనకప్పారావు పాల్గొన్నారు.


చినబొడ్డేపల్లిలో పోస్టరు ప్రదర్శిస్తున్న సర్పంచ్ శివరామ్, ఎంపీటీసీ ప్రకాష్, పశు వైద్య సిబ్బంది

ఘనంగా ఎలక్ట్రీషియన్ డే


ఎలక్ట్రీషియన్ డేలో పాల్గొన్న ప్రైవేటు ఎలక్ట్రీషియన్లు

ఎస్.రాయవరం: కొరుప్రోలు గ్రామంలో ఎలక్ట్రీషియన్ డే ఘనంగా నిర్వహించారు. మండలం ప్రైవేటు ఎలక్ట్రీషియన్ యూనియన్ సభ్యులు పాల్గొని శాస్త్రవేత సర్ థామస్ అల్వా ఎడిషన్ సేవలను కొనియాడారు. వంద మంది ఎలక్ట్రీషియన్లు ఉన్న ఈ యూనియన్‌ను మరింత బలోపేతానికి కృషి చేయాలని నిర్ణయించుకున్నారు. కార్యక్రమంలో యూనియన్ సంఘ అధ్యక్షుడు గణేష్, సభ్యులు సూరిబాబు, రమణ, నాగేశ్వరరావు, స్థానిక ఎలక్ట్రీషియన్ దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

జియో సేవలందక ఇక్కట్లు

మునగపాక: జియో సేవలకు అంతరాయం కలగడంతో మునగపాకలో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. మూడు రోజులుగా ఈ సేవలు మూగపోయాయి.





గుండెపోటుతో దువ్వాడ హెచ్‌సీ మృతి


రవి (ఫైల్)

అగనంపూడి: దువ్వాడ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మన్నెం రవి సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. పాయకరావుపేటకు చెందిన రవి 1991 బ్యాచ్‌లో కానిస్టేబుల్‌గా ఎంపికై తరువాత పదోన్నతి పొందారు. ఇటీవలే దువ్వాడ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వచ్చిన రవి సిబ్బంది అందరితో కలిసి మెలిసి సరదాగా, కలివిడిగా ఉండేవాడు. సోమవారం ఉదయం కూర్మన్నపాలెం ముస్తాఫా కూడలి నుంచి ద్విచక్రవాహనంపై విధులకు హాజరవుతుండగా, మార్గంమధ్యలో గుండెపోటు వచ్చింది. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అగనంపూడి ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో పోలీస్ సిబ్బంది దిగ్భ్రాంతికి గురయ్యారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు కాగా పెద్ద కుమార్తెకు వివాహం జరిగింది. మృతదేహాన్ని స్వస్థలం పాయకరావుపేట తరలించారు. మృతదేహానికి ఏసీపీ టి.త్రినాథ్, సీఐలు మల్లేశ్వరరావు, వెంకటరావు, ఎస్ఐలు, సిబ్బంది నివాళులర్పించారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడు విష్ణురెడ్డికి ఘన నివాళి


విష్ణురెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

పాయకరావుపేట: రాజగోపాలపురంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు గుజ్జు విష్ణురెడ్డి ఇటీవల మరణించారు. సోమవారం ఆయన స్వగృహం వద్ద విష్ణురెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు చిక్కాల రామారావు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. పార్టీ నాయకులు బాలకృష్ణ రెడ్డి, చిరంజీవి రెడ్డి, మహేష్ రెడ్డి, గోవింద్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, వెంకట్, గోవింద్, చంటి పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం

యలమంచిలి రూరల్: బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని బాలల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా ప్రతినిధి డి. లోవరాజు తెలిపారు. సోమవారం ఏటికొప్పాక జెడ్పీ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలు, లైంగిక దాడులపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు బాలికలంతా చదువుకోవాలన్నారు. బాలికల రక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు చేశాయన్నారు. లింగ వివక్ష చూపితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. హెచ్ఎం సూర్యనారాయణ, సూపర్ వైజరు సుహాసిని, ఏఎన్ఎంలు జ్యోతి, పి. కుమారి, ఆరోగ్య సిబ్బంది కృష్ణవేణి, అమ్మాజీ పాల్గొన్నారు.


బాలికలకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న బాలల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా ప్రతినిధి లోవరాజు

90 మందికి వైద్య పరీక్షలు

అచ్యుతాపురం: తిమ్మరాజుపేటలో సర్పంచ్ భాగ్యలక్ష్మి సహకారంతో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి విజయ్‌కుమార్ పర్యవేక్షణలో 90 మందికి వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. 41 మందికి రక్త పరీక్షలు నిర్వహించారు. ఏపీ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సూచనల మేరకు చైల్డ్ ఫర్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి విజయ్‌కుమార్, ఎయిడ్స్ నియంత్రణ సంస్థ జోనల్ సూపర్‌వైజర్ టి.చంద్రశేఖర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు, సుఖవ్యాధులు, రక్త సంబంధిత వ్యాధులు గురించి అవగాహన కల్పించారు. సీహెచ్‌వో జ్యోత్స్న, హెచ్‌ఏ నాగేశ్వరరావు, ఏఎన్ఎం దివ్య సుందరి, ఆశా కార్యకర్త గీత, మాధురి, సరస్వతి, కే జ్యోతి పాల్గొన్నారు.


వైద్య శిబిరంలో భాగంగా సూచనలు అందిస్తున్న వైద్యులు





నేడు వల్లభేశ్వరస్వామి తీర్థ మహోత్సవం

ఎస్.రాయవరం: బంగారమ్మపాలెంలో వల్లభేశ్వరస్వామి తీర్థ మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు భారీ ఏర్పాట్లు చేశారు. తీరం అనుకున్న పర్వతంపై వేంచేసియున్న స్వామివారికి పెద్ద ఎత్తున ఉత్సవం నిర్వహించనున్నారు. ఈ మేరకు గ్రామ పురవీధుల్లో విద్యుద్దీపాలంకరణలతో అందంగా ముస్తాబు చేశారు. ఉత్సవానికి గ్రామస్తులతో పాటు పరిసర మత్స్యకార గ్రామాల నుంచి భక్తులు తరలి రానున్నారు.











